ప్రజాశక్తి
శుక్రవారం 5 సెప్టెంబర్ 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

23 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వార్త 5లో

నేతన్నలకు వీవర్ కార్డులు

● మంత్రి సవిత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చేనేత ఉత్పత్తులపై నేతన్నలకు వీవర్ కార్డులు అందిస్తున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. నగరంలో శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన "గాంధీ బునకర్ మేళా" (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన-2025) ను గురువారం మంత్రి సవిత, రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివద్ధి సంస్థ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ దేశంలో అన్ని ప్రాంతాల నుంచి విభిన్న రకాల చేనేత వస్త్రాలను నగర ప్రజలకు అందుబాటులో ఉండేలా చేనేత, హస్తకళల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేతన్నల అభివద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రం (మిగతా 2లో)



మహిళ ప్రాణాలను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణా జిల్లా కంకిపాడు గ్రామానికి చెందిన మహిళ కుటుంబ సమస్యల నేపథ్యంలో భర్తతో గొడవపడి చనిపోతానని చెప్పి విజయవాడ వచ్చేసినట్లు కంకిపాడు పోలీసులు ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే కంట్రోల్ రూం వారు కృష్ణలంక, వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వన్‌టౌన్, కృష్ణలంక పోలీసులు అప్రమత్తమై సిబ్బందితో బస్‌స్టాండ్, పద్మావతి ఘాట్, సీతమ్మవారిపాదాలు, మార్కెట్, రథం సెంటర్ ప్రకాశం బ్యారేజ్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించారు. ఈ క్రమంలో ప్రకాశం బ్యారేజ్ వద్ద సదరు మహిళను గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకుని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. మహిళ కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. అతి తక్కువ వ్యవధిలో మహిళ ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

వరదలో కొట్టుకుపోతున్న వ్యక్తిని రక్షించిన పోలీసులు

ప్రజాశక్తి - వత్సవాయి : ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలమూరు లంక వరద నీటిలో ఒక మనిషి కొట్టుకుపోతున్నాడని వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టారు. స్థానిక యువకుల సాయంతో వరదలో కొట్యుకుపోతున్న వ్యక్తిని, దూడను రక్షించారు. సకాలంలో స్పందించి వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసులను స్థానిక ప్రజలు అభినందించారు. సదరు వ్యక్తి, అతని కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

కంభంపాడులో సక్రమంగా ఎరువుల పంపిణీ

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం కంభంపాడు ఎరువుల దుకాణంలో సజావుగా ఎరువుల పంపిణీ జరిగిందని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈనెల 3న కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ - మన గ్రోమోర్ సెంటర్ వద్ద రద్దీ ఏర్పడిన విషయాన్ని తెలుసుకొని యుద్ధప్రాతిపదికన తహశీల్దార్‌తోపాటు ఇతర స్థానిక అధికారులను అప్రమత్తం చేసి సజావుగా ఎరువుల పంపిణీ జరిగేలా చూసినట్లు తెలిపారు. రైతులకు క్రమపద్ధతిలో ఈ-పోస్ ద్వారా 164 బస్తాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నం తర్వాత కంభంపాడు చుట్టుపక్కల గ్రామాలైన గొల్లమండల, రేపూడి, ఎ.కొండూరు తండా, కుమ్మరికంట్ల తండా నుంచి రైతులు కూడా వచ్చారని, అయితే ఈ సమయంలో ఈ-పోస్ మెషీన్ సర్వర్ స్లోడౌన్ కావడం వల్ల రైతులకు ఇబ్బంది లేకుండా మాన్యువల్ బిల్లు ద్వారా మరో 169 బస్తాలను సరఫరా చేశారని తెలిపారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా తక్షణం స్పందించేలా, సమస్యను సరిదిద్దేలా ప్రత్యేక బందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు.

నేతన్నలకు వీవర్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

లోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నేతన్నలకు నెలకు రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నామన్నారు. అలాగే 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందించటంతోపాటు లేటెస్ట్ డిజైన్లకు సంబంధించి శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. ఆప్కో ద్వారా పలు డిజైన్లను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రతి నేతన్న కుటుంబానికి నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకూ విద్యుత్తును ఉచితంగా అందిస్తున్నామన్నారు. చేనేత దుస్తులను ఆన్‌లైన్‌లో ఉంచటంతోపాటు, డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్ ద్వారా అమ్మకాలు చేస్తున్నామన్నారు.

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ

OS.NO. 2284/2023

Between:
Union Bank of India, Seetharampuram Branch, Vijayawada ...వాది.
AND
Ch Satyanarayana ..... ప్రతివాది.
To.
Cherukuthota Satyanarayana, S/o. Sadasiva Rao, D.No. 15-10-1970, New Mysore Cafe, Seetharampuram Signal, Vijayawada-520004.

పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం **ది.14-10-2025వ** తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు కావున సదరు తేదిన మీరు గాని మీ తరపున ప్లీడరు గారు గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట **ది.14-10-2025వ తేది ఉదయం 10.30 ని.లకు** పై కోర్టు లో హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పై నెంబరు దావాలో విచారించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(By Order of the Hon'ble Court)
ఇట్లు
యం.డి ప్రభాకర్, M.Com, LL.M., న్యాయవాది,
డి.నెం.31-16-30, బుల్లెమ్మ వీధి, మాచవరం,
విజయవాడ-520004. **ఫోన్: 9290055959**
email: advdurgaprabhakar@gmail.com

సాంస్కృతిక ప్రక్రియలను కాపాడుకోవాలి

సేవా సంస్థ స్వర్ణోత్సవాల్లో వక్తలు

విజయవాడ : తెలుగు వారికి మాత్రమే పరిమితమైన, వరమైన పద్యం, కూచిపూడి, అవధాన సాంస్కృతిక ప్రక్రియలను చిరకాలం కాపాడుకోవాలని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. శ్రీరామకష్ణ నాట్యమండలి (సాంస్కృతిక సేవా సంస్థ) స్వర్ణోత్సవ వేడుకలు గురువారం సాయంత్రం స్థానిక గాంధీనగర్ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ఘనంగా జరిగాయి. ప్రముఖ నటులు, దర్శకులు, రచయిత డాక్టర్ పి.వి.ఎన్.కష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయా రంగాల, సమాజాల నాయకులు బొజ్జా గౌరీ శంకర్, చింతా వెంకటేశ్వర్లు, వేమూరి నాగేశ్వరశర్మ, కస్తూరి రామారావు, ఆచంట బాలాజీ నాయుడు, జి.వి.వి.సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. నాటక రంగంలో ఆయా విభాగాల్లో విశిష్ట సేవలందించిన గుమ్మడి విమలకుమారి, పుప్పాల రంగారావు, గుమ్మడి జీవన్ కుమార్, పి. చంద్రశేఖరరావు, బొత్సా సూర్యనారాయణ, ఎస్.వెంకటరామరాజు, డి.అనంత్ శ్రీచరణ్ లను బిరుదులతో సత్కరించారు. లారెన్స్ నాగేశ్వరరావుకు ఆర్థిక సహకారం అందించారు. ఈసందర్భంగా ఉమామహేశ్వర కళాక్షేత్రం నృత్య గురువు కె.వాసుదేవరావు శిష్యులు విద్యార్థినులు టి.హర్షిణి, టి.వినీష, బి.హర్షిణి, ఎం.చైత్రిక, పి.ప్రియంవద కూచిపూడి నత్యాలు చక్కగా చేశారు. "పాండవోద్యోగ విజయాలు" నాటకం నుంచి 'ఉప ప్లావ్య' ఘట్టం ప్రదర్శించారు. శ్రీకష్ణుడుగా బి.వి.కాటంరాజు, ధర్మరాజుగా జొన్నలగడ్డ జగన్మోహన్రావు, భీముడుగా పుచ్చా సాంబశివారెడ్డి, అర్జునుడుగా కె.గణేష్ కుమార్, నకులుడుగా బొర్రా నరేన్, సహదేవుడుగా దొంతి జంగయ్య గౌడ, ద్రౌపదిగా తిరుమలబీ పాత్రోచితంగా నటించారు. సంస్థ అధ్యక్షులు జొన్నలగడ్డ జగన్మోహన్రావు, కార్యదర్శి జె.శ్రావణ్ కుమార్, సాయి శంకర్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

కూచిపూడి నత్యాలను ప్రదర్శిస్తున్న టి.హర్షిణి, టి.వినీష, బి.హర్షిణి, ఎం.చైత్రిక, పి.ప్రియంవద

. "పాండవోద్యోగ విజయాలు" నాటకం నుంచి 'ఉప ప్లావ్య' ఘట్టాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ నూర్జహాన్ W/o: షేక్ సొందు సాహెబ్, వయస్సు:** 28సం||లు, **నివాసం:** తొర్రగుంటపాలెం గ్రామము, జగ్గయ్యపేట మండలము, కృష్ణా జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయిం చుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

__షెడ్యూలు ఆస్తి:__ కృష్ణ జిల్లా, విజయలవాడ సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, జగ్గయ్యపేట్ సబ్||డి|| యిలాకా జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామపంచాయితీ లిమిట్స్‌లో గల తొర్రగుంటపాలెం గ్రామ ఆర్.యస్.నెం. 34/2, య.2.17 సెంట్లు మింజుమలే ప్లాటు దాఖలా ప్లాటు నెం.17, దాఖలా య.0.05 సెంట్ల 150 చ||లిం||లలో, **డాక్యుమెంట్ : 1667/2005,** తూర్పు భాగం య. 0.02 సెంట్ల 575 చ||గ||లు క్రయ ఆస్థికి హద్దులు :**తూర్పు:** ప్లాటు నెం. 21 భూమి, **దక్షిణము :** రాకపోకల దారి లిం. 30 లు వెడల్పు గలది. **పడమర :** ఈ రోజున నా నెంబరులో మేము షేక్ గౌసియా గారికి విక్రయించిన భూమి, **ఉత్తరము:** వీర్ల కోటేశ్వరరావు గారి ప్లాటు నెం.16 భూమి.

రాయపూడి శ్రీనివాసరావు
అడ్వకేట్ & నోటరీ, జగ్గయ్యపేట,సెల్ : 9848412620

మహారాజశ్రీ ఏలూరు 1వ అదనపు జిల్లా జడ్జి, ప.గో.జిల్లా.

__**MVOP.No.227/2024**__

ఎన్నేటి దొరబాబు ...పిటీషనరు
మరియు
ఏనుగంటి గోపాలకృష్ణ వగైరాలు ...రెస్పాండెంట్లు

__R1__:
ఏనుగంటి గోపాలకృష్ణ, S/o.రత్నాకరరావు,
H.No.17-351-42,
SBI Colony 2nd Road,
Pamarru Road, Gudivada, K.Dist.

పై నెంబరు గ్రంథములో మీరు 15-9-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Eluru Thukaram
Advocate, VJA.

IN THE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA
O.S. 1849/2023

Union Bank of India (E- Andhra Bank)
Rep. by its Chief Manager, Krishna Lanka Branch, Vijayawada ..... Plaintiff
And
Kumba Ramesh .... Defendant

SUBSTITUTE SERVICE SUMMONS

Kumba Ramesh, S/o Babu Rao, R/o D.No. 41-1/4-721, Taraka Rama Nagar, Vijayawada - 421137

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై దావా సమన్లు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా సదరు దావా సంగతులు తెలియజేయవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించివున్నారు. కావున ది. 19-09-2025 వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 19-9-2025
విజయవాడ
ది.03-09-2025

ఎల్.వి.వి.ఎన్.భానుప్రియ
అడ్వకేట్,
3వ ఫ్లోర్, క్లాసిక్ టవర్స్,
మొఘల్‌రాజపురం, విజయవాడ-10.
ఫోన్ : 9441453180, 9985663743

ప్రకటన

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A. S. No. 18 / 2025

Between:
మాజేటి నాగలక్ష్మీ రాజ కుమారి .... అప్పెలెంటు
మరియు
కూరాళ్ల సుబ్బలక్ష్మి వగైరా ... రెస్పాండెంట్స్
To,
5వ, 6వ,7వ, 8వ రెస్పాండెంట్స్:
R5) కొలుసు వెంకట రాజు,
S/o.గణేశ్వరరావు, R/o. డోర్ నెం. 30/40-1, మలకాపట్నం, ITC చర్చి దగ్గర, మచిలీపట్నం.
R6) కొలుసు రాజేంద్ర ప్రసాద్,
S/o. గణేశ్వరరావు, R/o.డోర్ నెం. 30/40-1, మలకా పట్నం, ITC చర్చి దగ్గర, మచిలీపట్నం.
R7) కొలుసు శ్రీనివాస రావు,
S/o. గణేశ్వరరావు, R/o. డోర్ నెం. 30/40-1, మలకాపట్నం, ITC చర్చి దగ్గర, మచిలీపట్నం.
R8) కొలుసు అన్నపూర్ణ, D/o. గణేశ్వరరావు, R/o. డోర్ నెం. 30/40-1, మలకాపట్నం, ITC చర్చి దగ్గర, మచిలీపట్నం.

పై నెంబరు అప్పీలు లో 5వ, 6వ,7వ, 8వ రెస్పాంటెంట్స్ అయిన మీకు నోటీసు అమలునిమిత్తం ది 16.09.2025 నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30ని. లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)
వాయిదా తేది :16.09.2025

Y. V. శివసుబ్రహ్మణ్యం
అప్పెలెంటు తరపున న్యాయవాది
మచిలీపట్నం. కృష్ణా జిల్లా
సెల్ నెం : 94900 69999

వేలం ప్రకటన

IN THE COURT OF THE IInd ADDI CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA
E.P.NO.57/2020 IN O.S.No. 500/2016

Between :
PVS. శేష సాయి .... DHR
And
G. లక్ష్మీ రవికిరణ్ .... JDR

పై నెంబరు ఈ.పి.లో ఇందలి డి. హెచ్.ఆర్. తనయొక్క డిగ్రీ వారెంట్ బాకీని వసూలు చేసుకొను. నిమిత్తము ఇందలి జె.డి.ఆర్.పై, పై తెలిపిన కోర్టుయందు పై నెంబరు ఈ.పిని దాఖలు చేసియున్నారు. ఇట్టి స్థితిలో ఇందలి జె.డి.ఆర్‌కు చెందిన మరియు జె.డి.ఆర్. యొక్క స్వాధీనములో ఉన్న ఈ క్రింది. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారు జప్తు చేసియున్నారు. మరియు ది. 22.09.2025వ తేదీన వేలం జరిపించుటకు నిర్ణయించియున్నారు. కావున వేలం పాటలో పాల్గొన దలచినవారు ది. 22.09. 2025వ తేదీన ఉదయం 10.30 ని.లకు పై తెలిపిన కోర్టుయందు హాజరు కాగలరు.

SCHEDEULE:

Krishna District, Kankipadu Sub-Registry, Kankipadu Mandal, Kankipadu Village, R.S No.35/6, Door No.8-43, in an extent of 226 sq. yards vacant house site being bounded as follows:
East: : Pilla Koteswara Rao property
West: :Telephone Office Exchange Building
North: Property of others
South : Panchayat Road
DHR Value: Rs. 9,00,000 /-
Amena Value: Rs. 30,00,000 /-
వేలం తేది: 22-09-2025
ఫరదర్ హియరింగు : 06-10-2025
విజయవాడ,
ది.4-9-2025

ఇట్లు
పై కోర్టువారి అనుమతితో
బి.నాంచారయ్య,
బి. జ్యోతి,
అడ్వకేట్స్, కంకిపాడు,
సెల్ నెం. 9493151848

IN THE COURT OF THE HONOURABLE XIth ADDITIONAL DISTRICT JUDGE: CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL: KRISHNA AT GUDIWADA.
M.V.O.P. No.14/2024

Between:
Gummadi Vamsi .... Petitioner
And
1. Namu Basava Sai
2. Seelam Rama Krishna
3. United India Insurance Company Limited ...... Respondents

To,
Namu Basava Sai, S/o. Appa Rao, Driver of car bearing No. AP 36 J 3344, R/o. Yenamalakuduru Village, Penamaluru Mandal, Vijayawada, N.T.R. District. **(R-1)**
Seelam Rama Krishna, S/o. Sivaji, Owner of car bearing No. AP 36 J 3344, R/o. Yenamalakuduru Village, Penamaluru Mandal, Vijayawada, N.T.R. District. **(R-2)**
..Respondents 1 & 2.

Take notice, that the Petitioner has filed the above case before the above Honorable Court against the Respondents 1 to 3 claiming compensation for the Injuries caused to him in motor accident. In spite of several notices sent through court and Register post to addresses mentioned by you and in the records investigating agency, you were unsuccessful in receiving the same.

Hence in the above said circumstances Notice by publication is ordered and the case is posted to 17-09-2025 for your appearance.

Therefore you are hereby required to appear either in person or through pleader, on the above given date at 10.00 A.M. in the above said court, failing which the matter will be decided ex-parte in your absence according to the Law.

//By order of the Honorable court//
Gudivada
02-09-2025

PINNINTI SITA RAM PRASAD
ADVOCATE
GUDIVADA KRISHNA DISTRICT.
Mobile No: 70138 72573.

యూరియా కొరత లేదు

- రైతులు ఆందోళన చెందొద్దు
- కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి - గుడివాడ : జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు చెప్పారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ గుడివాడ పట్టణంలోని మన గ్రోమోర్, మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి యూరియా సరఫరా, పంపిణీ స్థితిగతులను విచారించారు. తొలుత గుడివాడ పట్టణంలోని నెహ్రూ చౌక్ వద్ద గల మన గ్రోమోర్ కోరమండల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ డీలర్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అందులో ఉన్న స్టాకు వివరాలు, పంపిణీ వివరాలను మేనేజర్ కోటయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రైతులతో యూరియా పంపిణీ వివరాలు ముఖాముఖి మాట్లాడారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ అధికారులతో సమావేశమై యూరియా సరఫరా, పంపిణీ అంశాలపై సమీక్షించారు. తదనంతరం గుడివాడ మండలంలోని లింగవరం లోని రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ ఉన్న గ్రామ రైతులు మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గోపాలస్వామితో

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

యూరియా స్థితిగతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు రెండు డోసుల యూరియా సరఫరా అయిందని, ఇంకొక డోస్ యూరియా అవసరం ఉందని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కావలసినంత యూరియా పంపిణీ చేస్తామని , రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని రైతులకు హామీ ఇచ్చారు.కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, గుడివాడ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడి కవిత, తహసిల్దారు కిరణ్, పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరులోని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో ఎముకలు, కీళ్ళు, నడుము, దంత, గుండె, హెూమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ కార్పోరేట్, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు గురువారం తెలిపారు. ఈ పరీక్షల్లో రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

సిసి కెమెరాలతో నేరపరిశోధన

సులభతరం : సిఐ

ప్రజాశక్తి-మోపిదేవి : గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రతి ఒక్క నేర పరిశోధన తమకు సులభతరం అవుతుందని చల్లపల్లి సీఐ కే.ఈశ్వరరావు అన్నారు. గురువారం మోపిదేవి మండలం మెరకనపల్లి గ్రామాన్ని సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ సత్యనారాయణ సందర్శించారు. గ్రామంలోని సొసైటీ ఆధ్వర్యంలో పీఏసీఎస్ వద్ద, పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ ప్రధాన కూడలి వద్ద, ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో రామాలయం వద్ద, సొసైటీ ఛైర్మన్ సుబ్బారావు ఆధ్వర్యంలో మల్లెలమ్మ ఆలయం వద్ద, కోళ్లఫారాల వద్ద యజమాని యర్రంశెట్టి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మొత్తం 22 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ సీఐకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు స్కూల్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి రామకోటేశ్వరరావు, స్కూల్ హెచ్ఎం సౌజన్య, సొసైటీ కార్యదర్శి యన్నా శ్రీనివాసరావు, వీఆర్వో మోపిదేవి వెంకటేశ్వరరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరకనపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నవరం వారి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు కోట సురేష్ సహకారంతో గురువారం విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య శిబిర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ జోన్ ఛైర్మన్ మక్కెన వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు 305 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 33 మందికి కంటి చూపు సమస్యలను గుర్తించగా, వారి సమస్యలకు తగిన చికిత్స చేయించి, అవసరమైతే ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షులు దండమూడి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ కార్యదర్శి శీరాం శ్రీనివాస్, కోశాధికారి చెరుకూరి షీలా, క్యాబినెట్ సెక్రటరీ ఎం.ఎల్.ఎస్.ఆర్.కె.ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు అరికట్టాలని ధర్నా

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : గ్రామీణ ప్రాంతాల్లో కల్లుగీత కార్మికుల జీవనోపాధిపై దెబ్బ కొడుతున్న బెల్టు షాపులను పూర్తి అరికట్టాలని కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం మచిలీపట్నం బలరామునిపేటలో జిల్లా ఎక్సైజ్ కార్యాలయం వద్ద కల్లుగీత కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా ఉద్దేశించి వాకా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా 50 ఏళ్ళు నిండిన ప్రతి గీత కార్మికులకు పెన్షన్ సత్వరమే మంజూరు చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా వేల మంది గీత కార్మికులు పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. తాటి చెట్ల పై కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు జారిపడి చనిపోయిన గీత కార్మికులకు 10 లక్షలు, పూర్తి అంగవైకల్యం పొందిన వారికి ఐదు లక్షలు, తాత్కాలిక అంగవైకల్యం పొందిన వారికి లక్ష రూపాయలు ప్రభుత్వం

నష్టపరిహారం అందించా లన్నారు. ఎక్సైజ్ శాఖలో అవినీతిని అరికట్టి దరఖాస్తు చేసుకున్న గీత కార్మికులకు గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని పేర్కొన్నారు. నూతనంగా దరఖాస్తు చేసుకున్న టిటిసిఎస్, టి ఎఫ్ టి లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేరళ, తమిళ నాడు, తెలంగాణ రాష్ట్రాలలో కల్లుగీత కార్మికులకు లభిస్తున్న సంక్షేమ పథకాలు అధ్యయనం చేసి, మన రాష్ట్రంలో కల్లుగీత వత్తికి రక్షణ ఉపాధి మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. కర్రగహారం సొసైటీ అధ్యక్షుడు పరసశీను గీత కార్మికుల సంఘం నాయకులు బొర్ర రాము, పామర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కృషితో రాష్ట్ర అవార్డు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అంగలూరు బాలికోన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులు వరుసగా విజయాలను సాధించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషితోనే రాష్ట్ర స్థాయి అవార్డు వచ్చిందని ఎంఈఓ- 2 జి.గోపాలరావు అన్నారు. పెంజెంద్రలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని గురువారం అంగలూరు హైస్కూల్ హెచ్ఎమ్, ఎంఈఓ-1 జి.జగన్మోహనరావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.లక్ష్మీ శ్రీనాథ్, కె.నాగబాబు, ఆంజనేయరాజు, రాంబాబు, లక్ష్మీ నాంచారమ్మ, వాసవి, రత్నకుమారి, సలీమా తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ముగ్గురు మహిళలు అరెస్టు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండ లం లక్ష్మీ నగర్ కాలనీలో ఆగస్టు నెల 30వ తేదీన జరిగిన చోరీ కేసును గుడివాడ రూరల్ పోలీసులు నాలుగు రోజుల వ్యవధి

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి ధీరజ్

లోనే ఛేదించారు. గురువారం గుడివాడ తాలూకా పోలీసు స్టేషన్లో నిందితులు చోరీ చేసిన సొత్తును పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. కేసు ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్ఐ చంటిబాబు, పోలీస్ సిబ్బందిలను డిఎస్‌పి ధీరజ్ అభినందించి వారికి రివార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ ధీరజ్ వినిల్ మాట్లాడుతూ లక్ష్మీ నగర్ కాలనీలో శేషు కుమారి అనే మహిళ ఇంటిలో ఖాళీగా ఉన్న వాటాలో అమ్మమ్మ రాజేశ్వరి, నాయనమ్మ రమావతిలతో కలిసి విజయవాడకు చెందిన రాగమాధురి అనే మహిళ అద్దెకు దిగినట్లు తెలిపారు. ఇంటి యజమాని శేషు కుమారితో స్నేహపూర్వకంగా ఉంటూ ఆమెను నమ్మ బలికినట్లు చెప్పారు. శేషు కుమారిని షిరిడి తీర్థయాత్రల పేరుతో తీసుకెళ్లి తిరిగి వచ్చే లేపు పథకం ప్రకారం నిందితులు ముగ్గురు చోరీకి పాల్పడి యజమాని ఇంట్లోని బంగారు, వెండి ఆభరణాలు, దోచుకెళ్ళినట్లు చెప్పారు. బాధితురాలు శేషు కుమారి ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి 71.04 గ్రాముల బంగారం, 327 గ్రాముల వెండి, విలువైన పట్టు చీరలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మహిళలపై ఇప్పటికే రెండు మోసాలపై కేసులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు, ఎస్ఐ చంటిబాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

- ట్రాక్టర్ దూసుకెళ్లి ఒకరు మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - పామర్రు : కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గం పెదపారుపూడి మండలం యలమర్రు రజక బజారులో వినాయక నిమజ్జనం ఊరేగింపులో అపశృతి చోటు చేసుకుంది. గురువారం రాత్రి వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళుతున్న ట్రాక్టర్ యలమర్రు శివాలయం ఎదురుగా రోడ్డులోకి ఒక

పక్క ఉన్న ఇసుక, మరో పక్క కంకర చిప్సను తప్పించే క్రమంలో అదుపు ముందున్న వారిపైకి దూసుకెళ్లింది. దీంతో ట్రాక్టర్ ముందు ఉన్న మక్కువ రాము, పుట్టి రవి కుమార్ ట్రాక్టర్ కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడిన మక్కువ రామును (40) ఆస్పత్రికి తీసుకెళుతుండగా, మార్గమధ్యంలో మరణించాడు. పుట్టి రవికుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పెదపారుపూడి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దొంగస్వాములతో జాగ్రత్తగా

ఉండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-కోడూరు : బిచ్చగాళ్ళ వేషధారణలో భిక్షాటనకు వచ్చు దొంగ స్వాములను ప్రజలు నమ్మవద్దని కోడూరు ఎస్సై చాణిక్య తెలిపారు. కోడూరు మండలంలో స్వాముల వేషధారణలో కొందరు భిక్షాటనకు వచ్చి మీ పరిస్థితి బాగోలేదని అమ్మవారికి పూజ చేస్తే మీకు పట్టిన దుష్ట శక్తులు వదులుతాయని ప్రజలను నమ్మించి వారి దగ్గర నగదు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మూఢనమ్మకాలతో దొంగ స్వాములను నమ్మి ప్రజలు మోసపోరాదని, అనుమానిత వ్యక్తులు సంచార సమాచారాన్ని వెంటనే పోలీస్ వారికి తెలపాలని కోరారు.

సిపిఎం సానుభూతిపరుడు మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం లోని తేలప్రోలుకు చెందిన సిపిఎం సానుభూ తిపరుడు కలకోటి హేమారెడ్డి (92) వయోభా రంతో గురువారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి సిపిఎం సీనియర్ నాయకులు బీమవరపు సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళ

లర్పించారు. సిపిఎం మండల నాయకులు మాగంటి సాంబశివరావు, జితేంద్ర రెడ్డి, మోదుగుభాను సుందర కుమార్, శనగల లక్ష్మారెడ్డి పాల్గొని నివాళులర్పించారు.

పలుచోట్ల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

బంటుమిల్లి మండలం సెయింట్ జాన్స్ స్కూల్లో...

తోట్లవల్లూరులో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విధానం నేటి విద్యార్థినీ ,విద్యార్థులకు అలాగే ఉపాధ్యాయులకు ఆచరణీయం కావాలని అభిలషించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాలలోని మూడు విభాగాలైన సిఎస్ఇ, ఈ సి ఈ, సైన్స్, హ్యుమానిటీస్ నుండి ముగ్గురు అధ్యాపకులను ఉత్తమ ఉపాధ్యాయులుగా నిర్ణయించి సత్కరించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా ఆర్ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య డా కె సుందర కృష్ణ, డా ఎం బాబు రెడ్డి, డా ఆర్ కిరణ్ కుమార్, డా డి రామశేఖర్ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల బోధనా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గురువారం బంటుమిల్లి సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి విద్యాశాఖ అధికారి-1 ఎం. మోబిన్, మండల విద్యాశాఖ అధికారి 2 భాను శ్రీ వెంకటేశ్వర పాల్గొని పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధాకృష్ణన్ జీవితం గొప్పతనాన్ని వివరించారు. పాఠశాల డైరెక్టర్ సాలుజాన్ హెడ్ మిస్ట్రెస్ ఝాన్సీ సాబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు. ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని యాకమూరు మండల పరిషత్ పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ సభ్యులు నూకల వెంకట సాంబశివరావు పాఠశాలలోని ఉపాధ్యాయులందరినీ శాలువాలతో, మేమెంటోలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు నల్ల శ్రీనివాసరావు, సుధీర్ టింబర్ డిపో యజమాని నూకల వెంకట సాంబశివరావు, లయన్స్ సెక్రటరీ నెల్లి రాంబాబు, బోరుకాటి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

చిరుమామిళ్ల శ్రీనివాసరావు, అనాసాగరం పాఠశాల హెచ్‌ఎం



ప్రజాశక్తి-నందిగామ ఉపాధ్యాయులు వృత్తిగా కాకుండా బాధ్యతగా పనిచేయాలని అనాసాగరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. టీచర్స్ డే సందర్భంగా గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థులను సమాజంలో మెరుగైన గుర్తింపు వచ్చే విధంగా తయారు చేస్తున్నామని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో సృజనాత్మకత బోధన అందించడంతో పాటు ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ చక్కటి నైపుణ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాల కంటే ధీటుగా తమ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులకు కేరియర్ గైడెన్స్, స్టడీ అవర్స్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

పిఆర్‌టియు నాయకులు జయసీలన్‌రావు

ప్రజాశక్తి-గంపలగూడెం: పిఆర్‌టియు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని నాయకులు మేరుగు జయసీలన్‌రావు పేర్కొన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. వికలాంగ ఉపాధ్యాయులకు అఫీషియల్ అటెండెన్స్ తమ పోరాట ఫలితమేనని చెప్పారు. పది నిమిషాల గ్రేస్ పీరియడ్ కొరకు చైల్డ్ కేర్ లీవ్‌ని పిల్లలకు 21 సంవత్సరం వచ్చే వరకు వాడుకునేటట్లు, యాపుల భారం తగ్గించడం, పిఎఫ్, ఏపీ జిఎల్ఐ లాంటి సర్వీసుకు సంబంధించిన అనేక సమస్యలు పోరాడి సాధించినట్లు వివరించారు.

పాఠశాలకు ప్రగతి బాటలు వేస్తాం

కుంచం రవికిరణ్, వినగడప పాఠశాల హెచ్‌ఎం

ప్రజాశక్తి-గంపలగూడెం: పాఠశాలను దినదినాభివృద్ధి చెందేలా పని చేస్తామని వినగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంచం రవికిరణ్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగి అటు ప్రభుత్వం ఇటు గ్రామ పెద్దల సహకారంతో ఉన్నత పాఠశాలగా అవతరించడం హర్షినియమన్నారు. ఈ పాఠశాలకు వస్తున్న విద్యార్థుల పట్ల స్థానిక కట్టలేరు వంతెన ఒక శాపంగా మారిందని, అటువంటి ఇబ్బందులు ఇకనుండి ఉండమన్నారు. హైస్కూల్ కావడంతో ఇబ్బందులు తొలగిపోయినట్లు వివరించారు. తమ సిబ్బందితో గ్రామాలు పర్యటించి, విద్యార్థులను తమ బడిలో చేర్పించుకున్నట్లు తెలిపారు. పాఠశాలకు వచ్చిన ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, మంచి భవిష్యత్తుకు బాటలు వేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల చేతిరాత కోసం ప్రత్యేక నిపుణునితో శిక్షణనిస్తున్నట్లు తెలిపారు.

పిల్లల భవిష్యత్తు మా బాధ్యత

చావా సతీష్, సత్యాలపాడు పాఠశాల హెచ్‌ఎం

ప్రజాశక్తి-గంపలగూడెం: ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి, చదువుతో పాటు మంచి పద్ధతులు నేర్పించడమే తమ బాధ్యతగా పనిచేస్తున్నట్లు సత్యాలపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా సతీష్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పనిచేయాలన్నది తమ పాఠశాల సిబ్బంది ఉద్దేశమని, ఆ మేరకు ఎవరికి వారు శక్తివంచన లేకుండా పని చేస్తున్నారన్నారు. ప్రధానంగా తొమ్మిది, పదవ తరగతుల విద్యార్థుల పట్ల ప్రతి ఉపాధ్యాయుడి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయునిచే విద్యార్థుల చేతిరాతను మెరుగుపరిచేందుకు అవసరమైన ఖర్చులు తానే భరించి నేర్పిస్తున్నట్లు చెప్పారు.

విద్యా సేవలో 'మాస్టర్ మైండ్స్'

- బెస్ట్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు
- స్కూల్ అధినేత డాక్టర్ అనిల్‌కుమార్

స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విద్యలవాడ విజయవాడలో మాస్టర్ మైండ్స్ స్కూల్‌కు ప్రత్యేకత ఉంది. గత 25 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిందని మాస్టర్ మైండ్స్ స్కూల్ చైర్మన్ డాక్టర్ అనిల్‌కుమార్ పెంట్యాల తెలిపారు. నగర వ్యాప్తంగా మాస్టర్ మైండ్స్ శాఖల ద్వారా విద్యారంగంలో నూతన శకానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. బెస్ట్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు వచ్చిన సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. విద్యార్థులకు చదువు ఒక్కటే కాదని కమ్యూనికేషన్ స్కిల్స్, క్రీడలు, సామాజిక సేవ అంశాలపై కూడా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు సామాజిక సేవా అంశాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థిని పరిపూర్ణ వికాసవంతుడుగా తయారు చేయడమే మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రథమ కర్తవ్యమన్నారు.

ఒక శాఖ...ఒక టీచర్...

2000 సంత్సరంలో ఒక శాఖ... ఒక టీచర్‌తో ప్రారంభమైన మాస్టర్ మైండ్స్ స్కూల్ ఎంతోమంది ఆదరాభిమానాలు పొంది నేడు విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలలో 10 శాఖలు, 5 వేల మంది విద్యార్థులు, 350 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారని తెలిపారు. మాస్టర్ మైండ్స్ స్కూల్లో ఉపాధ్యాయులు పూర్తి అనుభవం, అంకితభం గల వారు ఉన్నారన్నారు.

25 ఏళ్లుగా విద్యా బోధన చేస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నతవంతులుగా తీర్చిదిద్దిన మాస్టర్ మైండ్స్ విజయవాడ స్కూల్‌కు పలు అవార్డులు వచ్చాయని అనిల్‌కుమార్ తెలిపారు. 2023-24 అకడమిక్ ఇయర్‌లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ 'స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్' అవార్డు, 2023లో ఫిలిం అండ్ టెలివిషన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ 'లెజెండరీ ఎడ్యుకేషనలిస్ట్' అవార్డు, తెలుగు సినిమా వేదిక సంస్థ 'ఏఎస్ఆర్ సెంటినరీ పాన్ ఇండియా' అవార్డు, 2024-25లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ బెస్ట్ స్కూల్ అవార్డ్ లభించాయన్నారు. విద్యాభివృద్ధికి చేసిన సేవలకు గుర్తింపుగా మాస్టర్ మైండ్స్ స్కూల్ చైర్మన్ అనిల్‌కుమార్‌కు ఏతెరియా గ్లోబల్ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.

శేషు మాస్టారు ఇక లేరు

ప్రజాశక్తి తిరువూరు: తాను స్థాపించిన పాఠశాల పేరే ఇంటి పేరుగా మారి కొత్తగుండ్ల హనుమంతరావు (66) కంటే ప్రశాంతి హనుమంతరావుగా అందరికి సుపరిచితులైన శేషు మాస్టారు మృతిచెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిశారు. మృతదేహాన్ని తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లోని నివాసానికి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ప్రశాంతి స్కిల్ స్థాపించి తిరువూరు పరిసర ప్రాంతాలలో వందలాది మందికి గురువుగా ఉండి బంగారు భవితకు బాటలు వేసిన హనుమంతరావు మాస్టారు సామాజిక సేవలోనూ ముందుండేవారు. లయన్స్ క్లబ్‌లో సభ్యుడిగా సేవలందించిన ఆయన తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఎల్ఐసీ ఏజెంట్‌గా కొనసాగుతున్నారు. ఆయన మృతికి ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయంలో మేనేజర్ ఏం.రమేష్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

యూరియా పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మండలంలోని ఈలప్రోలు సొసైటీలో యూరియా పంపిణీని గురువారం విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి చైతన్య పరిశీలించారు. యూరియాని సక్రమమైన పద్ధతిలో పంపిణీ చేయాలని, ఎటువంటి తప్పులకు తావు లేకుండా చూడాలని హెచ్చరించారు. రైతులు నానో యూరియాను రెండవ దఫా, మూడో దఫాగా డ్రోన్ సహాయంతో స్ప్రే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి యడవల్లి రజని పాల్గొన్నారు.

ఘనంగా టీచర్స్ డే వేడుకలు



విజయవాడలో...

ప్రజాశక్తి-విజయవాడ: విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్చి సమాజంలో వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను అందరూ గౌరవించాలని వైద్యురాలు చలసాని అనూష చెప్పారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లి హరిత ఆధ్వర్యంలో బిషప్ హజరయ్య స్కూల్‌లో గురువారం ఉదయం టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయులకు సత్కారంతో పాటుగా విద్యార్థులకు పుస్తకాలు, పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్ చైర్మన్ చలసాని అజయ్ కుమార్ పి ప్రశాంత్ కుమార్ ఉపకార వేతనాలు అందచేశారు. గత వారం లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కళ్ళజోడ్లు అవసరమైన వారికి ఉచితంగా వైయస్సార్ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు అందచేశారు. డాక్టర్ చింతా అభినవ్ ఉపాధ్యాయులను సత్కరించడంతో పాటుగా పుస్తకాలు, కళ్ళజోడ్లు, స్కాలర్‌షిప్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ పోగ్రామ్ కమిటీ ఆర్గనైజర్స్ బెల్లంకొండ శ్రీనివాస్రసాద్, కే సాయి బాబా పొన్నాడ ఈశ్వర పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** అన్నారు. గురుపూజోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని కొటికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయిని పి.వి.మాలిని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ వంశీ పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావుని సత్కరించారు. **నందిగామ:** నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మల్లెపాక శ్రీనివాసరావు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. తోటరావులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాధికారి జి.శ్యామ్‌బాబు, పాఠశాల నిర్వహణ సమితి చైర్మన్ కె.రాజశేఖర్ పాల్గొన్నారు. పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు కె.సుధాకర్‌ను సన్మానించారు. **విజయవాడ సిటీ:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంజనేయ వాగు బ్రాంచి డిప్యూటీ మేనేజర్ జోగి అరుణ్ కుమార్, బ్యాంక్ సిబ్బంది కె నారాయణమూర్తి, టీ వెంకటేశ్వరరావు తదితరులు స్థానిక కేవెల్ రావు నగర్ రాకేష్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్విరావు, వైస్ ప్రిన్సిపాల్ రేణుకాదేవిలను సత్కరించారు. **తిరువూరు:** తిరువూరు మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.హరికృష్ణ పూలమాల వేసి నివా ళులర్పించారు. **వత్సవాయి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ తెలుగు ఉపాధ్యాయురాలు పద్మావతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనిత, కె.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని చిల్లకల్లు, పెండ్రాయి జగ్గయ్యపేట పట్టణంలో విఆర్ (వెంకటరమణ) స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్, నాగార్జున హైస్కూళ్లల్లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.రమేష్‌బాబు, కృష్ణయ్య ఉపాధ్యాయులు రవికుమార్, ప్రసాద్, సునీత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ బ్రెయిన్స్‌లో 'గురు వందనం'

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలలో 'గురు వందనం' పేరుతో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు బుధవారం పాఠశాల ఆవరణలో వినూత్నంగా నిర్వహించారు. మా స్కూల్ వంట మా టీచర్స్ తో కలసి అనే పేరుతో విద్యార్థులే స్వయంగా వివిధ ఆహార పదార్థాలు తయారు చేసి టీచర్లకు వడ్డించారు. విద్యార్థులు తమకు నచ్చిన ఆహారాన్ని తయారు చేసి తమ టీచర్లకు వడ్డించడంతో టీచర్లు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు - ఉపాధ్యాయులు కలసి కార్యక్రమం నిర్వహించడం పట్ల స్కూల్ నిర్వాహకులను పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ తమ పాఠశాల నందు వినూత్నంగా ఉపాధ్యాయ వేడుకలు నిర్వహించారని ఈ సందర్భంగా విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి కార్యక్రమం నిర్వహించడం మంచి సందర్భము అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సుధా ప్రవీణ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు స్వయంగా

తయారు చేసిన ఆహార పదార్థాలను నగరంలోని రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ వద్ద పేదలకు పంపిణీ చేశారు.

ప్రయాణీకులకు రక్షణేదీ...?

- తరుచూ విమానాలను ఢీకొంటున్న పక్షులు
- మాంసం వ్యర్థాలు విమానాశ్రయం గోడ దగ్గర పారవేయడంపై ఆందోళన
- నియంత్రణకు అధికారుల చర్యలు శూన్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం విమానాశ్రయంలో విమానాలను పక్షులు ఢీకొట్టిన సంఘటనలు అనేకం జరిగాయి. గత రెండేళ్లలో రెండుసార్లు పక్షులు విమానాలను ఢీకొట్టాయి. గురువారం కూడా గన్నవరం(విజయవాడ) విమానాశ్రయంలో టేకాఫ్ అవుతుండగా ఎయిర్ ఇండియా బెంగళూరు విమానాన్ని పక్షి ఢీకొనడ విమానం రెక్కల్లో ఒక్కసారిగా మంటలు రావడంతో లోపల ఉన్న ప్రయాణికులు భయంతో గుండెలు పట్టుకున్నారు. ఈ సంఘటనలు జరిగినప్పుడు విమానాశ్రయ అధికారులు, పోలీస్ అధికారులు, భద్రత సిబ్బంది చాలా సీరియస్ గా తీసుకొని రన్ వే లోపల ఎక్కడ పక్షులు లేకుండా హడావిడి చేస్తారు. అదే కాకుండా విమానాశ్రయం చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో మాంసం దుకాణాలను మూసి వేయించడం, హెూటళ్లలో నాన్ వెజ్ పెట్టకుండా ఆదేశాలు ఇవ్వడం చేస్తూ హడావిడి చేస్తారు. ఆ తర్వాత వదిలేస్తారు. అనుకోకుండా ఏదో ఒక రోజున పక్షి విమానాన్ని ఢీకొట్టేస్తుంది. విమానాశ్రయం చుట్టూ అజ్జంపూడి, బుద్దవరం, దాబాజీ గూడెం, అల్లాపురం, గన్నవరం, చెంచుల కాలనీ, కేసరపల్లి, గ్రామాలు విస్తరించి ఉన్నాయి. ఆయా గ్రామాల్లో 20 నుంచి 30 వరకు చికెన్ షాపులు ఉన్నాయి. గేద మాంసం విక్రయ దారులు ఉన్నారు. పలు హెూటల్లో ఉన్నాయి. మాంసం విక్రయదారులు వ్యాపారం ముగిసిన తర్వాత మిగిలిపోయిన వ్యర్థాలను విమానాశ్రయం గోడ పక్కన పారవేస్తున్నట్లుగా విమర్శ ఉంది. అదేవిధంగా హెూటళ్లల్లో మిగిలిన వాటిని విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో పారవేస్తున్నారని చెప్తున్నారు. వీటిని తినేందుకు పక్షులు అక్కడకు వస్తున్నాయని, విమానం వచ్చి వెళ్లే సమయంలో వాటిని ఢీకొడుతున్నాయని అంటున్నారు. అయితే చిరు వ్యాపారులు తమ వ్యాపారాలు ముగిసిన తర్వాత వ్యర్థాలను పార వేయకుండా చేపల చెరువులకు ఇస్తున్నట్లుగా చెప్తున్నారు. అయితే పక్షులు విమానాశ్రయం లోపలకు రన్వేపైకి ఎలా వస్తున్నాయి అనేది తెలియడం లేదు. విమానాశ్రయం లోపల చెత్త బాగా పెరగడంతో పాముల సంచారం, కుందేళ్ళ సంచారం ఉంటుందని అంటున్నారు. వాటిని పట్టుకోడానికి గాల్లో పక్షులు దిగుతున్నాయని వాదన ఉంది. విమానం వచ్చి వెళ్ళేటప్పుడు భారీగా శబ్దాలు రావడంతో కంగారు పడిన పక్షులు వేగంగా వెళ్లి వాటిని ఢీకొడుతున్నాయని అంటున్నారు. విమానం వచ్చే ముందు సిబ్బంది మందు గుండు సామాగ్రి కాలుస్తున్నారు. అయినా ఒక్కోసారి పక్షులు విమానంతో పోటీ పడుతున్నాయి. ఏదేమైనా

గన్నవరం విమానాశ్రయం అంతర్జాతీయ స్థాయికి పెరిగిన తర్వాత విమానాలను పక్షులు ఢీకొట్టే సంఘటనలను అదుపు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శ ఉంది. సెక్యూరిటీ విభాగం కూడా సక్రమంగా పనిచేయడం లేదని విమర్శిస్తున్నారు. విమానాశ్రయ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదకరమైన సంఘటనలు జరుగుతున్నాయని విమాన ప్రయాణికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇప్పుడున్న అధికారులు కార్యాలయాలకు పరిమితం అవడం తప్ప విమానాశ్రయం చుట్టుపక్కల ఏం జరుగుతుందో పరిశీలన చేస్తున్న పరిస్థితి లేదని, అందువల్లే పక్షులు లోపలకు వెళ్లి తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయని అంటున్నారు. విమానాశ్రయం ప్రహరీ గోడ చుట్టూ అక్రమ నిర్మాణాలు చాలా జరిగాయి. వాటి గురించి పట్టించుకునే నాథుడు లేడు. కొంతమంది ఆక్రమించుకుని స్థలాలను అమ్మేసుకున్న పరిస్థితి కూడా ఉంది.

సమస్యలపై రాజీలేని పోరాటం

ప్రజాశక్తి-గన్నవరం : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం తప్పదని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ స్పష్టం చేశారు. గురువారం గన్నవరం ఎన్జీవోస్ అసోసియేషన్ తాలూకా యూనిట్ సర్వసభ్య సమావేశం యూనిట్ అధ్యక్షులు వి.సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంనకు ముఖ్య అధితులుగా వెస్ట్ కృష్ణ శాఖ జిల్లా అధ్యక్షులు డి.ఎస్.ఎన్.రెడ్డి , జిల్లా కార్యదర్శి . రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఇంకా ఆలస్యం చేస్తుందన్నారు. ఉద్యోగుల పెండింగ్ బకాయిలు వెంటనే ఇవ్వాలన్నారు. రానున్న రోజుల్లో పోరాటాలు తప్పవన్నారు. జిల్లాలో ఉపాధ్యక్షులు జి. రామకృష్ణ, విజయవాడ సిటీ అధ్యక్షులు .సీవీఆర్ .ప్రసాద్, సహా అధ్యక్షులు. రాజశేఖర్ పాల్గొన్నారు

నాటక అకాడమీ డైరెక్టర్‌గా స్వప్న

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ గా చల్లపల్లి ఎంపీటీసీ1. సభ్యురాలు పైడిపాముల సప్న నియమితులయ్యారు. ఎంపీటీసీ సభ్యురాలుగా పనిచేస్తున్న గత ఐదేళ్లుగా తెలుగుదేశం చేపట్టిన అనేక పోరాటాల్లో ముందు వరసలో పాల్గొన్నారు. ఆమె నాటక అకాడమీ డైరెక్టర్ నియమించడంతో కూటమి నాయకులు పలువురు అభినందించారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడు శివారు మంగళాపురం గ్రామంలో గురువారం సాయంత్రం 52 మంది ఎస్టీ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పందుల పెంపకంతో జీవనోపాధి పొందుతున్న 52 మంది పందుల పెంపకందార్లను వారు పెంచుతున్న జీవాలతో సహా అంటు వ్యాధులు నివారణ పేరుతో 2000 సంవత్సరం పాతపాడు శివారు మంగళాపురం గ్రామానికి తరలించారు. గత ప్రభుత్వంలో వీరికి స్థలాలు కేటాయించినప్పటికీ పట్టాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తుండటంతో సమస్య ఎమ్మెల్యే యార్లగడ్డ దష్టికి రావటంతో వెంటనే స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి ఇళ్ల పట్టాలు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, తహసీల్దార్ సుగుణ, టీడీపీ నాయకులు గుజ్జర్లపూడి బాబురావు, కొండేటి వెంకటరత్నం పాల్గొన్నారు.

ముగిసిన 'ఉన్నతి' కార్యక్రమం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలంలోని వై జె ఆర్ డి యం యస్ ఇంజినీరింగ్ కాలేజీలో ఆఖరి సంవత్సరం విద్యార్థులకు గత 30 రోజులుగా జరుగుతున్న ఉన్నతి కార్యక్రమం గురువారంతో ముగిసింది. విద్యార్థులకు అవసరమైన లైఫ్ స్కిల్స్ , స్పోకెన్ ఇంగ్లీష్ మరియు ఉద్యోగ అవకాశములు, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ మొదలగు అంశముల పై తర్ఫీదు ఇచ్చారు. యుఎన్ ఎక్స్ టి ప్రతినిధి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగజ్యోతి మాట్లా డుతూ ఈ విధమైన కార్యక్రమాలు ద్వారా విద్యార్థులలో జీవన నైపుణ్యత ఉద్యోగ అవకా శాలు పెంపొందు తా యన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలి వెంకటకృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : గాంధీజీ ఆశయాలను పుణికిపు చ్చుకున్న మహనీయుడు మండలి వెంకటకృష్ణారావు అని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు కొనియాడారు. గురువారం అవనిగడ్డ వంతెన సెంటర్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ పిలుపుమేరకు విద్యార్థి దశలోనే స్వాతంత్ర ఉద్యమంలో చేరిన కృష్ణారావు రాజకీయవేత్తగాను గాంధీజీ చూపిన మార్గంలో పయనించి దివిసీమ గాంధీగా గుర్తింపు పొందారన్నారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మతి శ్రీనివాసరావు, లలిత కళా సమితి అధ్యక్ష కార్యదర్శులు పుప్పాల వీరాంజనేయులు, కూనపరెడ్డి చంద్రశేఖర్, రాయపూడి వేణుగోపాల్ పాల్గొన్నారు.

23 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

- కృష్ణాజిల్లా డిఇఒ పివిజె రామారావు

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణా జిల్లాలోని ప్రతిభావంతులైన 23 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పివిజే. రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే గురుపూజోత్సవ వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరిస్తామన్నారు. ఎంపికైన ఎస్‌జీటీలలో పోతేపల్లె జడ్‌పీహెచ్ఎస్‌కు చెందిన మల్లవోలు దుర్గా శ్రీ లక్ష్మీ, వేదురుపావులూరు ఎంపిపిఎస్‌కి చెందిన డొప్పల జోహన్నెస్, కోడూరు స్వాతంత్రపురం ఎంపిపిఎస్‌కు చెందిన కరని నాగార్జున, కలసామలపల్లి ఎంపిపిఎస్‌కి చెందిన మల్లా చిన చింతయ్య, దావాజిగూడెం మోడల్ ప్రైమరీ స్కూల్‌కు చెందిన రేమల్లి రత్న కుమారి, ఎంపియూపీఎస్ రంగన్నగుడెంకు చెందిన బండపల్లి నగరాజు, ఉప్పులూరు ఎంపియూపీ స్కూల్‌కు చెందిన చిరువోలులంక నాగమల్లేశ్వరి,గుడ్లవల్లేరు ఎంపిపి స్కూల్‌కు చెందిన ఏ.వి. వరలక్ష్మి, ఎంపియుపీఎస్ చంద్రాలకు చెందిన కె. రత్నం, లింగారెడ్డిపాలెం ఎంపిపిఎస్‌కి చెందిన తక్కెల నాగమణి, పెదపాలెం ఎంపిపి స్కూల్‌కు చెందిన తలశిల సురేష్ ఉన్నారు. అలాగే, అంగలూరు గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూలుకు చెందిన గొదవర్తి మెర్సీ రోజీనా (పిఇటి), గుడివాడ ఏకెటీపి గర్ల్స్ హైస్కూల్‌కు చెందిన మల్లవల్లి అమ్మన్న బాబు (ఎస్ఏపిఎస్), ఎస్‌పీఎస్ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన మండవ శ్రీలక్ష్మి (ఎస్ఏబిఎస్), వీరపనేనిగూడెం ఎంపిపిఎస్‌కి చెందిన మదగాని సరళ (పిఎస్ హెచ్ఎం), స్వతంత్రపురం జడ్‌పీహెచ్ఎస్ ప్లస్‌కి చెందిన కె. మదన్ మోహన్ రావు (ఎస్ఏఎస్ఎస్), నాగాయలంక జడ్‌పీహెచ్ఎస్‌కు చెందిన అరవ సుజాత (ఎస్ఏఇంగ్లీష్), ఈడుపుగల్లు జెడ్పీహెచ్ఎస్ చెందిన కూచి ప్రమీల రాణి (ఎస్ఏహిందీ), గుడివాడ గాంధీ మున్సిపల్ హైస్కూల్‌కు లోయ అనంతలక్ష్మి (ఎస్ఏపిఎస్), బుద్దలపాలెం జడ్‌పీహెచ్ఎస్‌కు చెందిన చెందిన పెద్ది దుర్గాభవాని (ఎస్ఏపిఇ), ముస్తాబాద్ ఎంపీ మోడల్ ప్రైమరీ స్కూల్‌కు చెందిన కొమేర కుమార్ బాబు (పిఎస్ హెచ్ఎం), అలీనఖీపాలెం ఎంపియూపీఎస్‌కు చెందిన బాబు మిర్జా నవాజిష్ హుస్సేన్ (పీఎస్ హెచ్ఎం), వెల్దిపాడు జడ్‌పీహెచ్ఎస్‌కు తిమ్మరాజు సీతారాం (హెచ్ఎం గ్రేడ్ 2) ఎంపికయ్యారన్నారు.

మాట్లాడుతున్న కెయు ఉపకులపతి రాంజీ

నైపుణ్యంతో ఉద్యోగవకాశాలు

- కెయు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : విద్యార్థులు తమ బలహీనతలను బలాలుగా మార్చుకున్నప్పుడే విజయం సాధించడం సాధ్యమవుతుందని ఉపకులపతి ఆచార్య కె.రాంజీ పేర్కొన్నారు. కెయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్వహిస్తున్న ఇండక్షన్ ప్రోగ్రామ్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయంలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా బాలికల వసతి గహం డిసెంబర్ నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువ స్తామన్నారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభం నాటికి బాలుర వసతి గృహం సిద్ధం చేస్తామని ప్రకటించారు. నైపుణ్యం పెంచుకోవాలని, అప్పుడే మంచి ఉద్యోగావకాశాలు వస్తాయని వివరించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాకాలమ్మ తల్లి ఆలయ డైరెక్టర్‌గా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలంలోని వాకాలమ్మ తల్లి దేవస్థాన పాలకమండలి సభ్యునిగా జనసేన పార్టీ నాయకులు వేముల వీర వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండిరామకష్ణ , దేవస్థాన చైర్మన్ మెండు భానుమూర్తి సమక్షంలో దేవస్థాన కార్య నిర్వహణ అధికారి వెంకటేశ్వరరావు ప్రమాణ పత్రం చదివించి పాలక మండలి సభ్యునిగా వేముల వీర వెంకటేశ్వరరావు నియామకాన్ని ధ్రువీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోవిందు నాగేశ్వరరావు, గడ్డంరాజు బండి శివ,కాటం మధు, శ్రీపతి చంద్రం,కటికల సుబ్బారావు, పోసిన వెంకటేశ్వరరావు, పిప్పళ్ల తిరుమలరావు, పామర్తి నాగరాజు,వీరనాల వీరబాబు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల అవస్థలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారు. వీరికి అక్కడే ఉన్న రైతు భరోసా కేంద్రంలో ఎరువులు ఇవ్వకుండా వారికి అవనిగడ్డ పిఎసిఎస్ వద్ద మన గ్రోమోర్ షాప్ వద్ద ఎరువులు తీసుకు వెళ్లాలని చెప్పడంతో ఆ గ్రామానికి చెందిన రైతులు అవనిగడ్డలోని మన గ్రోమోర్ షాపు వద్ద పడిగాపులు కాశారు. అధికారులు ఒక్కో రైతుకు ఎంత పొలం ఉన్న నాలుగు కట్టలు యూరియా రాస్తే ఒక్క కట్ట మాత్రమే ఇస్తున్నారు. దీనితో రైతులు లబోదిబో మంటున్నారు. అదేవిధంగా అవనిగడ్డ వచ్చి యూరియా తీసుకు వెళ్లాలంటే భారం అవుతున్నందున తమ గ్రామంలో రైతు సేవ కేంద్రంలోని ఎరువులు ఇవ్వాలని ఆ గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మన గ్రోమోర్ షాపు వద్ద బారులు తీరిన రైతులు

ఫీజు రీయంబర్స్‌మెంట్ కోరుతూ ర్యాలీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, ఇతర విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యలంఓ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ఎమ్మార్వో మనోహర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్.ప్రణయ్ తేజ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు కట్టాల్సి వస్తుందని, దీనివలన అనేక మంది విద్యార్థులు చదువు మధ్యలోనే ఆపేసే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. 6న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిహాన్, రెహమత్, వంశీ పాల్గొన్నారు.

కెటిఎం 160 డ్యూక్ బైక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సరికొత్త కెటిఎం 160 డ్యూక్ బైక్‌ను నగరంలోని వరుణ్ మోటార్స్ షోరూంలో సిఈవో ఎ.శ్రీనివాస్, జనరల్ మేనేజర్ సురేష్, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ ఎ.గోపీచంద్, బ్యాంక్ మేనేజర్ కిషోర్ నగర్ మార్కెట్లోకి విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది కెటిఎం నుండి అత్యంత నూతన మోడల్ ఎంట్రీ లెవెల్ బైక్ అన్నారు. లిక్విడ్ కోల్డ్ 4స్ట్రోక్, సింగిల్ సిలిండర్, ఇంటర్నల్ కాంబషన్ కలిగి ఉన్న ఈ కొత్త మోడల్ అందరిని ఆకట్టుకుంటుందని అన్నారు. ఇంధన సామర్థ్యం 10.1 లీటర్లు అన్నారు. ట్యూబ్ లెస్‌తో 17 అంగుళాల అల్లాయ్ వీల్స్, ఎల్ ఈ డి హెడ్ లైట్స్ ప్రత్యేకత అన్నారు. ఎక్స్ షోరూం ధర సుమారు రూ.1.85 లక్షలు ఉందన్నారు.

అణు ఎగ్జిబిషన్ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భౌతికశాస్త్ర విభాగం, ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ (కల్పాక్కం, తమిళనాడు) సంయుక్త నిర్వహణలో ఈ నెల 8 నుండి ఐదు రోజుల పాటు దేశ సేవలో అణుశక్తి పేరుతో రాష్ట్రంలోనే మొదటిసారిగా అణుశక్తి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి.జంపాల, డైరెక్టర్ వేమూరి బాబూరావు, భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీనివాస కష్ణ, ఫిజిక్స్ సహాయ ఆచార్యులు జె.పాండురంగారావు వెల్లడించారు. గురువారం కళాశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు.

11, 12 తేదీల్లో టైటిల్ ట్రాన్స్‌ఫర్ మేళా

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11, 12 తేదీలలో ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు టైటిల్ ట్రాన్స్‌ఫర్ మేళా నిర్వహించబడుతుందని స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఈ మేళా సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో అందిన అన్ని టైటిల్ ట్రాన్స్‌ఫర్ దరఖాస్తులను స్వీకరించి, దరఖాస్తు చేసిన తేదీ నుండి రెండు వారాల వ్యవధిలో పరిష్కరించబడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మొక్కలు నాటిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పరిసర ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్వయంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చింతల సీతారామయ్య, కర్ల వెంకటనారాయణ, కర్ల నాగేశ్వరరావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్, చెంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు ఎంఎల్ఎ క్షమాపణ చెప్పాలి

నిరసనలో రైతు సంఘాల నేతల డిమాండ్

ప్రజాశక్తి-మైలవరం: రైతు సంఘం నాయకులను దూషించిన అనంతపురం జిల్లా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డిపై ఎమ్మెల్యే జయరాం అసభ్య పదజాలంతో దూషించడాన్ని నిరసిస్తూ గురువారం నూజివీడు రోడ్‌లోని రైతు సంఘం కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ, ప్రజా సమస్యలపై ప్రజా సంఘాల నాయకులు తమ గళాన్ని వినిపిస్తారని అలాంటి నాయకులపై అసభ్యంగా మాట్లాడటం, చంపేస్తానని బెదిరించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధి తన బాధ్యతను మరిచి రౌడీల్లా ప్రవర్తించడం ఎంతవరకు సబబు పని ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతూ ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వజ్రాల ధనలక్ష్మి, మండల అధ్యక్ష కార్యదర్శులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు చిలుకూరి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** చీమలపాడు గ్రామంలో మెయిన్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, మండల కార్యదర్శి ఎ.అమ్మిరెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు పి.ఆనందరావు, సిఐటియు మండల కార్యదర్శి జే.వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు సిహెచ్.వీరారెడ్డి, ఆర్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు మండలం టేకులపల్లి గ్రామంలో రైతులు నిరసన తెలిపారు. గుత్తి నియోజకవర్గం పరిధిలో పేద రైతుల భూములను సేకరణ చేస్తుంటే రైతులకు జరిగే నష్టాన్ని అధికారులను ప్రశ్నించిన ప్రభాకరరెడ్డిని ఎమ్మెల్యే దుర్భాషలాడటం దుర్మార్గమైన చర్య అని రైతుసంఘం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనుంజయరెడ్డి, చిట్టెమ్మ, ముత్తమ్మ, సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విస్సన్నపేటలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు, పులిబల్ల ఏడుకొండలు, సిఐటియు మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** అమర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందనీ, రైతాంగం యూరియా కోసం పడరానిపాట్లు పడుతూ ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలను విస్మరించడం సిగ్గు చేటన్నారు. రైతు సంఘం నాయకులపై ఎంఎల్ఎ వ్యాఖ్యలు సరికాదన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, రామిరెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యర్రా.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంఎల్ఎ బెదిరింపులకు దిగడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నాగేశ్వరరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, అరిగెల చిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎ.కొండూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

మైలవరంలో నిరసన తెలుపుతున్న నాయకులు

రైతులు నానో యూరియా వినియోగించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-తిరువూరు, ఎ.కొండూరు: విచ్చలవిడిగా ఎరువుల వినియోగం వల్ల పంటతో పాటు నేల ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, యూరియాకు బదులు నానో యూరియా ఉపయోగించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ రైతులకు సూచించారు. తిరువూరు పట్టణంలో, ఎ.కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో ఉన్న గ్రామంలో గ్రోమోర్ ఎరువుల దుకాణాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తిరువూరులో గ్రోమోర్ ఎరువుల దుకాణానికి యూరియా కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు. ఆధార్ నెంబర్ చెప్పినా, ఫోన్‌లో ఉన్న ఆధార్ కార్డు చూపించినా గ్రోమోర్ సిబ్బంది యూరియా ఇవ్వడం లేదని ఆధార్ కార్డు తీసుకుని రావాలని చెబుతున్నారని రైతులు కలెక్టర్ కు మొరపెట్టు కున్నారు. ఫోన్‌లో చూపించినా యూరియా ఇవ్వాలని గ్రోమోర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అన్న దాతలకు యూరియా, నానో యూరియా వినియోగం వల్ల వచ్చే ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన ఎరువులను సరఫరా చేయడం జరిగిందని, జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, ఎక్కడైనా కృత్రిమ కొరత ఉందనే సంఘటనలు ఎదురైతే అందుకు అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణకు యూరియా తరలించకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాధురి, తహశీల్దార్లు ఉదయ్ భాస్కర్, లక్ష్మీ, వ్యవసాయ అధికారులు టిప్పుసుల్తాన్, పి.పద్మ, నగర పంచాయతీ కమిషన్ మనోజ, ఆర్ఐ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

7న బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ పరీక్ష

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేసి పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహం, లైజన్ ఆఫీసర్లు, ఛీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 7వ తేది ఆదివారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ పరీక్ష ఆఫ్ లైన్ ఓఎంఆర్ ఆధారితంగా జరగనున్నాయన్నారు. ఈ పరీక్షకు నగరంలో 17 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పరీక్షలకు 6,593 అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు.

బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆర్టీసీ బస్టాండ్ లో బస్సు టర్నింగ్ తిరుగుతూ ఉండంగా షేక్ మస్తాన్ (69)ను ఢీకొట్టింది. అతని మీదకు బస్సు ఎక్కి దిగింది. ఈ సంఘటనలో మస్తాన్ అక్కడికక్కడే మృతిచెందాడు. పెనుగంచిప్రోలు మండలం ముళ్లపాడుకు చెందిన మస్తాన్ జగ్గయ్యపేట పట్టణంలో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం టీ తాగేందుకు బయటకు రాగా బస్టాండ్ వద్ద బస్సు లోపలకు వెళ్లే మలుపులో వృద్ధుడిని ఢీకొట్టింది. స్థానిక ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు డయల్ యువర్ కలెక్టర్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గౌరవారం గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల సరఫరా, సమస్యలపై ప్రతి శుక్రవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. 5వ తేదీ శుక్రవారం ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ఎరువులను రైతులకు సరఫరా చేయడం జరుగుతోందని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఎరువులు సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎరువుల పంపిణీలో ఫిర్యాదులు, సమస్యలను 91549 70454 నంబర్‌కు ఫోన్‌చేసి నేరుగా కలెక్టర్‌కు తెలియజేయవచ్చన్నారు.

లారీ డ్రైవర్ దుర్మరణం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: గుర్తు తెలియని వాహనం ఢీకొని లారీ డ్రైవర్ మృతిచెందిన సంఘటన తుమ్మలపాలెంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన కటారి శేషగిరిరావు లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ హైదరాబాదు నుంచి విజయవాడ వెళ్లే క్రమంలో తుమ్మలపాలెం వద్ద లారీని ఆపాడు. కుటుంబ ఖర్చులకోసం డబ్బులు ఇచ్చేందుకు తన కుమారుడిని ఫోన్ చేసి రోడ్డుకి రమ్మని చెప్పాడు. ఈలోపు లారీ టైర్లలో గాలి చెక్ చేసే క్రమంలో కిందకు దిగగా వెనుక వైపు నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు.

'మత్తు' అనర్థాలపై అవగాహన

విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ పటమటలోని వలూరు సరోజినీదేవి నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం కేవలం మత్తు పదార్థాలైన ఆల్కహాల్, పొగాకు, గంజాయి లాంటి వాటి వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. ముఖ్యంగా యువత వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమలంఓ హెడ్ కానిస్టేబుల్ పి.కోటేశ్వరమ్మ, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ జాకబ్ రాజు, నజ్మా, ప్రియాంక, నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోర్డినేటర్ జ్యోతి చంద్రిక, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

మారుతి విక్టోరిస్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మారుతి ఎస్యువీ విభాగాన్ని పునర్నిర్వచిస్తూ మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ కొత్త ఎస్యువీ విక్టోరిస్‌ను విడుదల చేసిందని మారుతి డీలర్ కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. హైపర్-కనక్టెడ్ టెక్నాలజీ, సంపూర్ణమైన భద్రత, అధునాతనమైన, నాజూకైన డిజైన్‌తో అన్నీ కలిగి ఉన్న ఎస్యువీ అందచేసే ఉల్లాసకరమైన పెర్ఫార్మెన్స్‌తో విక్టోరిస్ నిరంతరంగా కలిసిపోతుందని అన్నారు. స్ట్రాంగ్ హైబ్రిడ్, ఆల్ గ్రిప్ సెలక్ట్, పర్యావరణానుకూలమైన ఎస్-సీఎన్జీ టెక్నాలజీతో పెట్రోలులో లభిస్తోందన్నారు. శ్రేణిలోనే మొదటి అండర్ బాడీ డిజైన్ తో, విక్టోరిస్ నేటి చురుకైన యువతకి అనుకూలమైన విస్తృత శ్రేణి పవర్ ట్రైన్ వ్యవస్థల్ని అందిస్తోందని తెలిపారు. కస్టమర్లు తమ సరికొత్త విక్టోరిస్‌ను రూ.11 వేలకు బుక్ చేయవచ్చని తెలిపారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
శుక్రవారం 5 సెప్టెంబరు 2025

15న నిరసనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లిలోని గుండా బత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, కంచర్లపల్లి వేణుగోపాలరావు హాజరై మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డుని పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఈ 15 నెలల కాలంలో అనేకసార్లుగా ఎమ్మెల్యేలను మంత్రులను కలిశామని, సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను, మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తులు చేశామని, అయినా చూస్తాం చేస్తామంటున్నారు కానీ ఎక్కడ చేసిన గొంగళి అక్కడే ఉందని ఆయన అన్నారు. దానికి నిరసనగా ఈనెల 15వ తారీకు రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమిషనర్ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమానికి పిలుపుఇచ్చామని, దీనిని జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిల్డింగ్ వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లంకదాసుల అజయ్ ఘోష్, కార్పెంటరీ వర్కర్ సీనియర్ నాయకులు శేషుబాబుచ, సామీమ్ షాహిద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్** : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునర్దరిస్తామని ఇచ్చిన హామీని

బంటుమిల్లిలో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నెరవేర్చాలని కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. వి గోపాలరావు డిమాండ్ చేశారు. గురువారం పెడన మండలంలో వాల్‌పోస్టల్ విడుదల చేశారు. పెడన మండలం కార్యదర్శి కొల్లా వెంకటేశ్వర రావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట గ్రామ పంచాయితీ జానకిరాంపురం గ్రామంలో పాత బీసీ కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆ కాలనీవాసులు సచివాలయ వెల్ఫేర్ శశికాంత్‌కి వినతిపత్రం గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కాలనీ ఏర్పడి 46 సంవత్సరాలు అయిందని, ఈనాటికి కాలనీకి ఎలాంటి వసతులు లేవన్నారు. ఈ కాలనీకి ప్రధానంగా మంచినీరు, రోడ్ల సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జానకిరాంపురం శాఖ కార్యదర్శి మాజేటి పద్మ సిపిఎం నాయకులు వంగల రాజు, కాలనీవాసులు కే పద్మ, కే భవాని, ఎం రమాదేవి, జి నాగులు, జి రజిని పాల్గొన్నారు

సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

రైతులకు సకాలంలో యూరియా అందించాలని వినతి

ప్రజాశక్తి-ఘంటసాల : రైతులకు యూరియా కొరత లేకుండా సకాలంలో అందేలాగా చూడాలని గురువారం ఘంటసాల మండల వైసీపీ నేతలు, రైతులతో కలసి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు తహసీల్దార్ బి.విజయ ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ సకాలంలో యూరియా దొరకక రైతులు క్యూలో నిలబడి నానా అవస్థలు పడుతున్నా రన్నారు. కొందరు రైతులు భీమవరం వెళ్లి రూ.500లకు యూరియా కట్ట కొనుగోలు చేశారని, కోడూరులో ఓ డీలర్ రూ.1000లకు విక్రయించారని తెలిపారు. సీజన్ దాటిపోతే దిగుబడి తగ్గిపోతుందని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యులు తుమ్మల మురళీకష్ణ, వైసీపీ మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్ర బాబు, మాడెం నాగరాజు పాల్గొన్నారు.

రాజేశ్వరమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నాగళ్ల రాజేశ్వరమ్మకు నివాళి

ప్రజాశక్తి-ఉయ్యూరు : తొలితరం మహిళా ఉద్యమ నేత, మానవతావాది నాగళ్ళ రాజేశ్వరమ్మ 9వ వర్ధంతి సభను రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే శివనాగేంద్ర మాట్లాడుతూ ఉయ్యూరు ప్రాంతంలో ప్రధానంగా కాటూరు గ్రామ పరిధిలోని మహిళా ఉద్యమాన్ని నిర్మించి అప్రకటిత నిర్బంధ సమయంలో ఆనాడు పాల్గొని నిర్బంధాన్ని ఖండించారని ఆయన అన్నారు. కష్ణాజిల్లా అఖిలభారత ప్రజాతంత్రమహిళా సమాఖ్య నిర్మాణంలోనూ మహిళా సమస్యలను పరిష్కరించే దిశగా ఉద్యమాలను జిల్లా నలుమూలల నుండి మహిళా సంఘాలు ఏర్పాటు చేయడంలో ప్రధాన భూమిక పోషించారని ఆయన తెలిపారు. ఆనాటి కాలంలో సాంఘిక బహిష్కరణకు గురైన మహిళల పట్ల అనేక పోరాటాలు చేశారని శివ నాగేంద్రం గుర్తు చేశారు. కామ్రేడ్ రాజేశ్వరమ్మ చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నేతగా మరణించారని, ఆమె జ్ఞాపకాల గుర్తుగా ఆమె కుమార్తె డాక్టర్ జ్యోతి నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య పేరుతో ఉయ్యూరు పట్టణంలో విజ్ఞాన కేంద్రాన్ని నెలకొల్పి సమాజం కోసం సేవా దకృథాన్ని చాటారని శివ నాగేంద్రం పేర్కొన్నారు. పట్టణ కార్యదర్శి బి రాజేష్, ఎస్ కె ఇస్మాయిల్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు కంభం కొండలు, బుల్లియ కంప్యూటర్ డైరెక్టర్ సిహెచ్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీరంకులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల అన్నారు. గురువారం వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లంకపల్లి, కష్ణాపురం, అమ్మినపురం గ్రామ పంచాయతీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి తిరిగి జ్వరాల సర్వే చేసి వైద్యం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అఖిల మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు నీళ్ల ట్యాంకులు శుభ్రం చేయాలని, అలాగే స్థానికులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చుఆన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ లక్ష్మి, పీహెచ్‌ఎంసి కష్ణమోహన్, స్థానిక ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, శివకుమారి, నాంచారమ్మ పాల్గొన్నారు. కపిలేశ్వరపురం పిహెచ్‌సి పరిధిలో గురజాడ గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని డాక్టర్ మేరుగు బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'వివేకానంద' విద్యార్థినులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : హైదరాబాద్ టెక్ మహేంద్ర సాఫ్ట్వేర్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలకు పరీక్షల్లో స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ బిఎస్‌సి విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. మొత్తం 14 మంది హాజరవ్వగా వారిలో ముగ్గురు విద్యార్థిని లు ఉద్యోగం సాధించారు. తోట జయశ్రీ, కొడాలి రేణుకా శ్రీ, కోట సుచిత్రలు ఉద్యోగం సాధించగా వీరు సెమిస్టర్ పరీక్షలు పూర్తయిన అనంతరం నవంబర్‌లో ఉద్యోగాల్లో చేరనున్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినిలను కరెస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పెమ్మసాని కోటేశ్వరరావు, కంప్యూటర్ హెడ్ పి శంకర్రావు అధ్యాపకులు అభినందించారు

కట్టలేరు వంతెన నిర్మించాలని మంత్రికి ఎంఎల్ఏ వినతి

ప్రజాశక్తి-తిరువూరు: గంపలగూడెం మండలం, వినగడప కట్టలేరు వంతెన నిర్మాణాన్ని వీలైనంత త్వరగా చేపట్టాలని నియోజకవర్గ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అమరావతి సచివాలయంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి గురువారం వినతిపత్రం అందచేశారు. వర్షం వస్తే ఎగువన వచ్చే వరద ప్రవాహా నికి తాత్కాలికంగా ఉన్న రోడ్డు కొట్టుకు పోతుందని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసినా ఉపయోగం లేకుండా పోతుందని, వర్షం వస్తే రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపా రు. వీలైనంత త్వరగా కట్టలేరు వంతెన నిర్మాణం చేపట్టేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు టిడిపి నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, బొమ్మసాని మహే ష్, డాక్టర్ ఎస్. జయసింహ, దిరిశాల వెంకటకృష్ణారావు తెలిపారు.

యూరియా అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు : తహశీల్దార్

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండల పరిధిలో రైతులకు అవసరమైన యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాపుల ద్వారా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మండల తహసీల్దార్ కె. సురేష్‌కుమార్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రైతులు అవసరానికి అనుగుణంగా యూరియా ఉందని, భయాందోలనకు గురికావద్దని అవస రమైన యూరియా పీఏసీఎస్ ద్వారా పొందవచ్చున్నారు. దళారులు యూరియా కొనుగోలు చేసి అక్రమంగా నిల్వచేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూరియా ఏ గ్రామానికి ఎప్పుడు వస్తు ందన్నది ఆ గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులకు ముందుగా తెలియజేస్తామన్నారు.

ఎల్ఐసి ఏజెంట్లకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లు ఎల్ఐసి ఏజెంట్లు భాగస్వాములు కావడం గర్వకారణం అని ఎల్ఐసి అవనిగడ్డ బ్రాంచ్ మేనేజర్ ఆకుల హరిప్రసాద్ అన్నారు. గురువారం ఎల్ఐసి కార్యాలయం వద్ద అధిక పాలసీలు చేసిన ఏజెంట్లను అభినందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎం మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 20వ తేదీన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒకేరోజు దేశవ్యాప్తంగా 5.8 లక్షల 107 పాలసీ లు విక్రయించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ను సాధించిందన్నారు. ఈ మహా యజ్ఞంలో అవనిగడ్డ ఎల్ఐసి బ్రాంచ్ నుంచి 211 మంది ఏజెంట్లు 339 పాలసీలు చేశారన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్లో భాగస్వాములైన ఏజెంట్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏజెంట్ పేరు వివరాలతో కూడిన సర్టిఫికెట్లను బ్రాంచ్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో

సేల్స్ బి ఎం రామయ్య డెవలప్మెంట్ ఆఫీసర్లు కార్యాలయ అధికారులు క్లియ లికా ఏజెంట్లు పాల్గొన్నారు.

ఏజెంట్లకు ఆరోగ్య పరిక్ష శిబిరం : జీవిత బీమా 69వ వారోత్సవం సందర్భంగా అవనిగడ్డఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో ఏజెంట్లకు ఆరోగ్య పరీక్ష శిబిరాలు నిర్వహించారు. ఇందులో ఉచిత దంత వైద్య శిబిరం ఉచిత నేత్ర పరీక్షా శిబిరం, ఉచిత డయాబెటిక్ ఆరోగ్య పరీక్ష శిబిరాలను నిర్వహించారు. ఏజెంట్లు పెద్ద ఎత్తున ఆయా శిబిరాల్లో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గరికపాడు డా. కేఎల్‌రావు కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం జాతీయ పోషక వారోత్సవాల సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రవి కిషోర్ అధ్యక్షతన గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్.ఆర్. ప్రభావతి బలుసుపాడు గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కిశోర బాల, బాలికల శారీరక మానసిక ఎదుగుదల గురించి వివరించారు.

మహిళా రైతులకు అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ 2025ను గురువారం వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిజిఎఫ్‌పిఓలకు వ్యవసాయ అనుబంధ రంగాల్లో జీవనోపాదులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 70 మంది మహిళ రైతులు పాల్గొనగా వారికి వివిధ అవసరాల నిమిత్తం వ్యవసాయ రుణాల మంజూరుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ వారు ముందుకు వచ్చారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ టి వినీల్ వరుణ్, ప్రాంతీయ విజిలెన్స్ అధికారి కే వెంకటరాజు, వ్యవసాయ రుణ విభాగ అధికారి వై భాను ప్రవీణ్, వెలుగు ఆఫీస్ డిపిఎం సుధాకర్, ఏపిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిమ్మకూరులో బాలకృష్ణ సందడి

ప్రజాశక్తి-పామర్రు : ఎన్టీఆర్ కుమారుడు ప్రముఖ సినీ హీరో పద్మభూషణ్ అవార్డు గ్రహీత నంద మూరి బాలకృష్ణకు పామర్రు మండలం నిమ్మకూరులో ఘన స్వాగతం లభించింది. గ్రామంలోకి రాగానే అక్కడ ఉన్న ఎన్టీఆర్ బసవతారకం విగ్రహాలకు ఆయన స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సినీ ప్రస్థానం 50 ఏళ్లు పూర్తి చేసుకుని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్(గోల్డ్ ఎడిషన్)లో స్థానం సంపాదించిన తరువాత మొదటిసారిగా బాలకృష్ణ స్వగ్రామమైన నిమ్మకూరు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక గురుకుల పాఠశాల ఎన్సీసి విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తనకు పదవులు ముఖ్యం కాదని, సినీ పరిశ్రమలోనూ రాజకీయాల్లోనూ తాను పొందిన విజయాలన్నీ తన తల్లిదండ్రులకు అంకితమిస్తున్నట్లు చెప్పారు. పదవి ఉన్న లేకున్నా పుట్టిన ఊరుని జాతిని మర్చిపోకుండా అభివృద్ధికి కషి చేసిన వారిని ప్రజలు ఆదరిస్తారని అందుకు తన తండ్రి ఎన్టీఆర్ నిదర్శనం అన్నారు. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక ప్రభుత్వ పథకాలను నిమ్మకూరు నుండే ప్రారంభించేవారని అన్నారు. తన తండ్రి ఎన్టీఆర్ స్ఫూర్తితోనే తాను ఈనాడు ఈ స్థితికి వచ్చానని ఆయనే నాకు గురువు దైవం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ చైర్మన్

ఎన్టీఆర్ దంపతులకు నివాళులర్పిస్తున్న బాలకృష్ణ

వీరంకి గురుమూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శోభన్ బాబు,టిడిపి పార్లమెంట్ ఆర్గనైజర్ చాట్ల పెద రమేష్,మండల టిడిపి అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్, మంతెన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పనలో ప్రభుత్వాలు విఫలం

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి
- విజయవాడ సెంట్రల్ సిటీ నూతన కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-విజయవాడ

కేంద్రంలో, రాష్ట్రంలో పాలన సాగిస్తున్న ప్రభుత్వాలు మహిళలకు కనీస రక్షణ కల్పించలేని స్థితిలో ఉన్నాయని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి విమర్శించారు. ఐద్వా విజయవాడ సెంట్రల్ సిటీ 14వ మహాసభ సింగ్‌నగర్ ఫ్లైఓవర్ రోడ్డులోని గుళ్లపల్లి జ్యోత్స్న వేదిక, బత్తిన ఉమాదేవి ప్రాంగణం (రాయల్ బ్యాంక్వెట్ ఫంక్షన్ హాల్)లో గురువారం జరిగింది. ముందుగా ఐద్వా సీనియర్ నాయకులు పి.పిచ్చమ్మ జెండా ఆవిష్కరించారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.సరోజ అధ్యక్షతన సభలో పలు తీర్మానాలను ఆమోదించారు. డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రుణాలు ఇవ్వాలని, ఉపాధి శిక్షణ అవకాశాలు కల్పించాలని, మహిళలు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, విచ్చలవిడి మద్యం అమ్మకాలను నియంత్రించాలని, గంజాయిని పూర్తిగా అరికట్టాలని, అశ్లీల సాహిత్యం, పోర్న్ వీడియోలను పూర్తిస్థాయిలో నిలిపివేయాలని, సోషల్ మీడియాలో మహిళలను కించపరిచే విధంగా పెట్టే పోస్టులపై చర్యలు తీసుకోవాలని, మహిళా రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఒంటరి మహిళా పెన్షన్‌కు వయసు పరిమితులను తీసివేయాలని, రేషన్ డిపోలలో 14 రకాల నిత్యావసర సరుకులను ఇవ్వాలని మహాసభ తీర్మానించింది. మహాసభనుద్దేశించి రమాదేవి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి బిజెపి మతతత్వ ఎజెండాను అమలు చేస్తోందన్నారు. సనాతన ధర్మం పేరుతో మహిళలను బలి పశువులుగా మారుస్తున్నారని మండిపడ్డారు. విచ్చలవిడి మద్యం అమ్మకాల వల్ల మద్యం ఏరులై పారుతుందన్నారు. మహిళలు రక్తహీనతతో తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై హత్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందరికీ అందడం లేదని పేర్కొన్నారు. 18 సంవత్సరాల నిండిన మహిళలకు ప్రభుత్వం నెలకు ఇస్తానన్న రూ.1500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మహాసభ సందర్భంగా 17 మందితో విజయవాడ సెంట్రల్ సిటీ నూతన కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా జి రూప్సీరాణి, ఎస్‌కె షకీలా, గౌరవాధ్యక్షురాలుగా కె సరోజ, ఉపాధ్యక్షులుగా ఎస్‌కె ఆషా, బి అమ్ములు, సహాయ కార్యదర్శిగా జి.సుజాత, కోశాధికారిగా దేవికుమారి ఎన్నికయ్యారు. ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులు, ఏడుగురు ఆఫీసు బేరర్స్‌గా మొత్తం 17 మందితో నూతన కమిటీ ఏర్పాటైంది.

దుర్గమ్మను దర్శించుకున్న రైల్వే జిఎం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సందీప్ మాథుర్ సతీసమేతంగా గురువారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ ఈవో శీనానాయక్ వారికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం శేష వస్త్రం, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

రైతు విభాగ నాయకునిగా శివారెడ్డి

ప్రజాశక్తి-గంపలగూడెం: గంపలగూడెం మండలం కనుమూరు గ్రామానికి చెందిన అత్తునూరు వెంకటశివారెడ్డి వైసిపి ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగ ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా శివారెడ్డిని జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్, జిల్లా నాయకులు చెరుకు నరసారెడ్డి, ఏలూరి శివాజీలకు కృతజ్ఞతలు తెలిపారు.

మాదక ద్రవ్యాల ప్రమాదంపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మాదక ద్రవ్యాల వ్యసనం ఆందోళనకరమైనదని ఎన్టీఆర్ జిల్లా ఈగల్ పోలీస్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ పి.రాంబాబు అన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై నవ జీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గుంటుపల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ కె ప్రియాంక, ఎస్‌కె నజ్మా, వన దుర్గ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని చిలుకూరివారిగూడెం క్లస్టర్ పరిధి దాసులపాలెం గ్రామంలో ఉన్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం సరస్వతి సేవా ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్‌రెడ్డి కుడుముల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం భోజనం ప్లేట్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కుసుమ కుమారి, సరస్వతి సేవ ఫౌండేషన్ కన్వీనర్ పి.గోపాల్ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి అరుణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ వైసిపి కార్యాలయంలో పార్టీ నాయకుల సమక్షంలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. **కంచికచర్ల:** వైసిపి నాయకులు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ జన్మదిన వేడుకలు వైసిపి ఆధ్వర్యంలో గురువారం కంచికచర్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు కార్యాలయంలో, స్థానిక ఇందిరా కాలనీలో ఏర్పాటు చేసిన కేక్‌ను వేమా సురేష్‌బాబు కట్ చేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిబాబు, మాదుగుల మధు, శంకర్, దేవరకొండ గురవయ్య, మంగినేని శ్రీను, వేముల గోపి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు : జెసి

ప్రజాశక్తి-మైలవరం

ఎరువులను బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ సబ్ కలెక్టర్ కావూరి చైతన్య హెచ్చరించారు. మైలవరం డివిజన్లోని మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు ఎరువుల దుకాణాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎరువులను అమ్మిన వెంటనే ఈపాస్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ఎం.శ్రీనివాసరావు ఎంఆర్ఓ అబ్దుల్ దరియా పాల్గొన్నారు.

ఎల్ఐసిలో పొదుపుతో ఆర్థిక భరోసా

ప్రజాశక్తి-తిరువూరు

ఎల్ఐసిలో పొదుపు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తహశీల్దార్ ఉదయ్ భాస్కరరావు అన్నారు. ఎల్ఐసి 69వ బీమా వార్షికోత్సవ సదస్సు తిరువూరు శాటిలైట్ కార్యాలయంలో మేనేజర్ ఎం.రమేష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో డబ్బులు లేనప్పుడు అధిక వడ్డీలకు అప్పు తీసుకోవడం కంటే ఎల్ఐసి పాలసీ బాండ్ ఉంటే లోన్ తీసుకుని ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడవచ్చని పేర్కొన్నారు. వార్షికోత్సవం సంధ్బంగా ఏజెంట్లకు, విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓలు వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎన్‌వి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్లు, సిబ్బందికి స్మైల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. వారోత్సవాలు సందర్భంగా పట్టణంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎం ఆర్ ప్రసన్నకుమార్, ఏవో భాగ్యశ్రీ, స్మైల్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఐశ్వర్య పాల్గొన్నారు.

ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలకపాత్ర

ప్రజాశక్తి-విజయవాడ

తరుణీ తరంగాలు ఆధ్వర్యంలో గురువారం చిట్టినగర్‌లోని షాదీఖానాలో 'మహిళల ఆర్థిక అవసరాలు-విస్తరిస్తున్న అవకాశాలు'పై సదస్సు నిర్వహించారు. తరుణీ తరంగాలు సభ్యులు డా.ఎన్.విద్యాకన్నా ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పరిశ్రమల అధికారులు సత్యనారాయణ, లావణ్య, కృష్ణప్రభ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కె.సుహాసినిదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ

మహిళలకు ఉచిత బస్సు కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందించాలని విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి కె.దుర్గారావు కోరారు. స్థానిక మీసాల రాజేశ్వరరావు వంతెన వద్ద పవ్వుల మిల్లు ఆటో స్టాండ్ వద్ద ప్లేటులో ఆకులు పట్టుకొని అన్నం తినాలా... ఆకులు అలములు తినాలా అంటూ ఆటో, క్యాబ్ డ్రైవర్లు గురువారం వినూత్న రీతిలో నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కె.దుర్గారావు, సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి ఉచిత బస్సు కారణంగా ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఉపాధి పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. రోజుకి రూ.100 నుంచి 150 కూడా ఆదాయం రావటం లేదన్నారు. ఇటువంటి పరిస్థితులు ఆటో క్యాబ్ డ్రైవర్ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. టిడిపి కూటమి ప్రభుత్వం క్యాబినెట్ కమిటీ పరిశీలన పేరిట కాలయాపన చేయకుండా ప్రతి ఒక్క ఆటో డ్రైవర్‌కి సంవత్సరానికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 9న మీసాల రాజేశ్వర వంతెన సీతన్నపేట సిగ్నల్ డివైడర్ల వద్ద ఆటో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి.కాశేశ్వరరావు, వై.దుర్గారావు, నన్నేవాలి జోసఫ్, బి.విజయ్ కుమార్, పి.రామకృష్ణ, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీలర్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.